క్లుప్తంగా

నేడు గంగానమ్మ ఆలయంలో అన్నసమారాధన


దెందులూరు గంగానమ్మవారి ఆలయంలో ఏర్పాట్లు చేస్తున్న దృశ్యం

దెందులూరు: దెందులూరు గౌడవీధిలోని గంగానమ్మ తల్లి ఆలయంలో ఆదివారం ఆలయ కమిటీ, భక్తులు మహాఅన్నదానం నిర్వహించనున్నారు. గంగానమ్మ సంబరాల్లో భాగంగా ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు అనంతరం వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులకు అన్నసమారాధన ఏర్పాటు చేశారు.

డ్రోన్‌తో భూ సర్వే ప్రారంభం


ఉంగుటూరు మండలం గొల్లగూడెం డ్రోన్‌తో భూసర్వే చేస్తున్న దృశ్యం

ఉంగుటూరు: జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకంలో భాగంగా శనివారం ఉంగుటూరు మండలం గొల్లగూడెంలో డ్రోన్ సర్వే ప్రారంభమయ్యింది. ఏ.గోకవరం ఏరియా ప్రాంతాన్ని డ్రోన్ వెళ్లి సర్వే చేసింది. శనివారం మధ్యాహ్నం 3గంటలకు డ్రోన్ బయలుదేరి వెళ్లి, తిరిగి 5గంటలకు చేరుకుంది. 11.28 స్కేర్ కిలోమీటర్లు సర్వే చేసింది. కార్యక్రమంలో మండల సర్వేయర్ పొన్నా శ్రీనివాసు , నల్లమాడు ఎంపీటీసీ శ్రీనివాసరావు, గొల్లగూడెం సర్పంచి కరపా శ్రీనివాసు, నల్లమాడు, గొల్లగూడెం ఏరియా గ్రామ రెవెన్యూ ,గ్రామ సర్వేయర్లు, అధికార్లు పాల్గొన్నారు. ఆదివారం చేబ్రోలు కంద్రిక, నల్లమాడు, గోపినాథపట్నం కవర్ చేస్తుందని మండల సర్వేయర్ శ్రీనివాసు తెలిపారు.

ఉత్సాహంగా పాఠశాల వార్షికోత్సవం


చేబ్రోలు ఫౌండేషన్ ప్లస్ పాఠశాల వార్షికోత్సవంలో విద్యార్థుల సందడి

ఉంగుటూరు: విద్యార్థులు చదువులో రాణించి ఉత్తమ భవిష్యత్తు అందుకోవాలని చేబ్రోలు సర్పంచి రందే లక్ష్మీసునతీ రాజారావు అన్నారు. శనివారం చేబ్రోలు సింహాద్రినగర్ ప్లస్–1 పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచి హాజరయ్యారు. సొసైటీ అధ్యక్షుడు పాపారావు బాబ్జి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో వార్షికోత్సవం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎంపీటీసీ సభ్యులు రాయిలక్ష్మి, మనసాల నాగమణి, మాజీ సర్పంచి కరణం బుజ్జి, బండ్రెడ్డి నాగశ్రీ, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కరుణోదయ సమాజ సేవలు అభినందనీయం


బిషప్ జయరావుకు జ్ఞాపికను అందజేస్తున్న కరుణోదయ సంస్థ యాజమాన్యం

పెదవేగి : జేఅండ్‌జే కరుణోదయ మానసిక దివ్యాంగుల విద్యాలయం సమాజ సేవలు అభినందనీయమని ఏలూరు మేత్రాసన పీఠాధిపతులు పొలిమేర జయరావు అన్నారు. పెదవేగి మండలం వంగూరులో కరుణోదయ సంస్థ స్థాపించి 30 ఏళ్ల పూర్తయిన సందర్భంగా ఫౌండర్, చైర్మన్ కల తోటి డొమినిక్ ఆధ్వర్యంలో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఏలూరు పీఠాధిపతులుగా నియమింపబడి 10 ఏళ్లు పూర్తి చేసుకున్న బిషప్ డాక్టర్ పొలిమేర జయరావు డీడీకి ఘనంగా ఆత్మీయ స్వాగతం పలికారు. ముందుగా సంస్థ ప్రాంగణంలో నిర్మించిన మదర్ థెరిసా విగ్రహానికి బిషప్ పూలమాలవేసి వందన సమర్పణ చేశారు. విద్యాలయ ఆవరణంలో మొక్క నాటారు. కరుణోదయ సంస్థ ద్వారా ఏలూరు పట్టణ, పరిసర ప్రాంతాల్లో ఉన్న మానసిక దివ్యాంగులైన పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పిస్తున్నందుకు సంస్థ యాజమాన్యాన్ని బిషప్ తండ్రి అద్భుత సమాజ సేవగా కొనియాడారు. బిషప్‌కి కరుణోదయ విద్యాలయం తరుపున జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సీ, ఎస్టీ విజిలెన్సు కమిటీ మెంబెర్ మేతర అజయ్‌బాబు, వంగూరు సర్పంచ్ రుతు జోసెఫ్ పాల్గొన్నారు.

కరోనా కేసులు నమోదు

పెదపాడు: మండలంలో శనివారం 12 కరోనా కేసులు నమోదయ్యాయి. పెదపాడు పీహెచ్‌సీ డాక్టరు చక్రధర్ మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జ్వరం వస్తే వెంటనే సమీపంలోని వైద్యులను సంప్రదించాలని ఆయన సూచించారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్ ప్రార్థనలు

పెదవేగి : ముస్లిం సోదరులకు దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని రాయన్నపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని లేళ్లగూడెంలో ముస్లిం సోదర, సోదరీమణులందరికీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అభిమానులు శనివారం ప్రతి ఇంటికీ స్వీట్ బాక్స్ అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాట్నాలమ్మ దేవస్థాన చైర్మన్ చల్లగొళ్ల వెంకటేశ్వరరావు, సర్పంచ్ పర్వతనేని రమాదేవి, ఎంపీటీసీ మట్టా రాగిణి, గ్రామ పార్టీ అధ్యక్షుడు చల్లారి గంగాదరరావు, చళ్లగొల్ల తేజ, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్

పెదపాడు: క్రమశిక్షణ. దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ పండుగ అని పలువురు ముస్లిం పెద్దలు పేర్కొన్నారు. మండలంలోని పెదపాడు, వసంతవాడ, తోటగూడెం, అప్పనవీడు, వట్లూరు గ్రామాల్లో రంజాన్ పండుగ పురష్కరించుకుని ముస్లిం సోదరులు ప్రార్థనలు చేశారు. రంజాన్ పండుగ సందర్భంగా నెల రోజులపాటు ఉపవాస దీక్షలు చేసిన ముస్లింలు మసీదులలో నమాజ్ చేసారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

రంజాన్ పండుగను పురస్కరించుకుని మండలంలోని అన్ని గ్రామాల్లో ముస్లిం సోదరులు మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. శనివారం ఉదయాన్నే చిన్నారులు పెద్దలు నూతన వస్త్రాలు దరించి, బంధువులతో కలిసి అల్లాను స్మరిస్తూ ప్రార్థనలు చేశారు. 30 రోజుల ఉపవాస దీక్షను ముగించుకుని, పండుగను సంతోషంగా నిర్వహిస్తున్నారు. ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు ఆత్మీయ ఆలింగనం చేసుకుని స్వీట్లు తినిపించుకున్నారు.


లేళ్లగూడెంలో ముస్లింలకు స్వీట్స్ పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు


భీమడోలులో ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు


పెదపాడు మండలంలో రంజాన్ ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు


సానిగూడెంలో రంజాన్ కానుక అందజేస్తున్న సర్పంచ్ విష్ణు, విజయలక్ష్మి

దెందులూరు మండలంలో..

దెందులూరు: మండలంలో గ్రామగ్రామాన రంజాన్ వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముస్లిం సోదరులు దెందులూరు, సీతంపేట, కొవ్వలి, జోగన్నపాలెం, మేధినరావుపాలెం, సానిగూడెంలోని ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఇమామ్‌లు రంజాన్ పర్వదిన విశిష్టతను అల్లాహ్ బోధనలను వివరించారు. సానిగూడెం, గాలాయగూడెంలో ముస్లిం సోదరులకు గాలాయగూడెం సర్పంచ్ చిలకా వెంకట సుబ్బారావు, సానిగూడెం గ్రామ సర్పంచ్ శనిపల్లి రామకృష్ణ (విష్ణు), విజయలక్ష్మి దంపతుల ఆర్థిక సాయంతో రంజాన్ కానుక అందజేసి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సొంగా ప్రమీలారాణి వెంకటేశ్వరరావు, వార్డు మెంబర్ కొండపల్లి శ్రీధర్, వైఎస్సార్‌సీపీ నాయకులు, ముస్లిం సోదరులు ఉన్నారు.

గణపవరం మసీదులో..

గణపవరం: ఈద్ నమాజుకు వెళ్లేముందు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఫిత్రా దానం చేయాలని అప్పుడే ఈద్ నమాజు దైవామోదం పొందుతుందని గణపవరం మసీదు పెద్ద గురువు ఆర్మాన్ రజా, చిన్నగురువు మహ్మద్ ఫారూఖ్ అన్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా శనివారం గణపవరం మసీదులో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు, నమాజు చేశారు. ఈ సందర్భంగా అర్మాన్‌రజా. ఫారూఖ్ మాట్లాడుతూ ఇస్లాం మానవాళికి మంచిని బోధిస్తుందని, పవిత్ర రంజాన్ మాసం మార్చి 24న శుక్రవారం ప్రారంభమై, ముగింపు కూడా ఏప్రిల్ 22న శుక్రవారం రావడం గొప్పవిశేషంగా చెప్పారు. ఈ పండుగను పేద, ధనిక తేడాలేకుండా అందరూ సమానంగా జరుపుకోవాలని, ఫిత్రా రూపంలో దానం చేయాలని మసీదు అధ్యక్షుడు ఎండీ షాజహాన్ సూచించారు. మండల కోఆప్షన్ సభ్యుడు మహ్మద్‌జానీ, పలువురు ముస్లిం మత పెద్దలు మసీదు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా ఈదుల్ ఫితర్

భీమడోలు: రంజాన్ పండుగను ముస్లిం సోదరులు శనివారం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. భీమడోలు, పోలసానిపల్లి, గుండుగొలను, అంబర్‌పేట, పూళ్ల, పాతూరులోని ఈదుల్ ఫితర్‌ను పురస్కరించుకుని వారంతా సామూహిక ప్రార్థనలు చేసి భక్తిభావాన్ని చాటుకున్నారు. 40 రోజుల కఠోర ఉపవాస దీక్షను చేపట్టిన ముస్లిం సోదరులు నెలవంక కనిపించడంతో వారంతా రంజాన్ పండుగను ఆనందోత్సాహాల నడుమ జరుపుకున్నారు. భీమడోలు మసీదు కమిటీ అధ్యక్షుడు, వైసీపీ నియోజకవర్గ ముస్లిం మైనార్టీ సెల్ కన్వీనర్ షేక్ హేసేనా ఆధ్వర్యంలో పీర్ల చెరువు వద్ద ఏర్పాటు చేసిన భారీ షామియానాల వద్ద భీమడోలు పరిసర గ్రామాలకు చెందిన ముస్లింలంతా ప్రత్యేక ప్రార్థనలు చేసారు. ఒకరునొకరు ఈదుల్ ఫితర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతుల మిన్న అనే స్ఫూర్తితో ఈ పండుగ పరమార్థం కావడంతో పేదలకు సాయం చేసారు. ఇమామ్ దిల్షాద్ రంజాన్ పర్వదినం ప్రాముఖ్యతను వివరించారు. షేక్ హసేనా ముస్లింలకు చక్కని సందేశాన్ని అందించారు. భీమడోలు మసీదు పరిసర గ్రామాలకు చెందిన ముస్లింలంతా ఆత్మీయ అలింగనం చేసుకున్నారు. తొలుత ముస్లిం సోదరులు సూర్యాపేట నుంచి గ్రామ పురవీధుల్లో ర్యాలీ చేస్తూ పీర్ల చెర్వు వద్దకు చేరుకున్నారు. మసీదు కమిటీ ఉపాధ్యక్షుడు షేక్ హుస్సేన్ పాల్గొన్నారు.

ఎకరాకు 100 గోనె సంచులు అందిస్తాం

ఆర్డీవో పెంచల కిషోర్

ఉంగుటూరు: ఎకరాకు ఇపుడు ఇచ్చే 92 గోనె సంచులకు బదులు 100 సంచులు ఇవ్వనున్నట్లు ఏలూరు ఆర్డీవో పెంచల కిషోర్ వెల్లడించారు. శనివారం ఉంగుటూరు మండలం చేబ్రోలు, నారాయణపురం ఆయకట్టు ప్రాంతాల్లో రైతులు కళ్లాల్లోకి వెళ్లి ధాన్యం ఎగుమతులు పరిశీలించారు. రైతులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం ఎగుమతికి అనుమతి ఇచ్చామని, శనివారం నుంచి లారీలు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన ఉంగుటూరు ఆర్‌బీకే సెంటర్‌ను పరిశీలించారు. తహసీల్దారు కార్యాలయంలో ఏవో బాలిన వెంకటేష్, డీసీఎంఎస్ ఇన్‌చార్జి సంతోష్, తహసీల్దార్ వెంకటరమణతో ఆయన చర్చించారు. చేబ్రోలు, బొమ్మిడి, బాదంపూడి సొసైటీ బాధ్యులతో మాట్లాడి ధాన్యం ఎగుమతుల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ఆయన వెంట రెవెన్యూ, వ్యవసాయ అధికారులు ఉన్నారు.

ఆర్‌బీకేల ద్వారా ప్రభుత్వం కొనుగోలు

రైతు పండించిన ప్రతీ గింజను ఆర్‌బీకేల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సచివాలయాల మండల అధ్యక్షుడు, ఉంగుటూరు ఎంపీటీసీ పెనుగొండ బాలకృష్ణ తెలిపారు. శనివారం రాత్రి ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, కలెక్టరు, పౌరసరఫరాల శాఖమంత్రి, డీసీఎంఎస్ అధికారులతో మాట్లాడి రైతులు ఇబ్బందులను తెలియజేశారని బాలకృష్ణ వివరించారు. 100 గోనె సంచులు ఒక ఎకరాకు అందించేందుకు చర్యలు తీసుకున్నారని బాలకృష్ణ చెప్పారు.


గుండుగొలను నుంచి లారీల్లో ధాన్యం మిల్లులకు తరలిస్తున్న రైతులు

ఉంగుటూరులో శనివారం రైతులు గోనె సంచుల కోసం ఆందోళన వ్యక్తం చేశారు. ఎకరాకు 100 సంచులు పైనే అవసరం అవుతున్నా, కేవలం 75 సంచులు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. తహసీల్దార్ వెంకటరమణ రైతుల వద్దకు వచ్చి ఉన్నతాధికారులతో చర్చించామని రైతులకు సరిపడా సంచులు అందజేస్తామని చెప్పడంతో వారు ఆందోళన విరమింపచేశారు.

ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు చర్యలు

భీమడోలు: కలెక్టర్ ఆదేశాలతో రబీ ధాన్యం కళ్లాల నుంచి కదిలింది. సంబంధిత లారీ యాజమానులకు సొసైటీలు 50శాతం రవాణా ఛార్జీలను ఇవ్వాలని ఉన్నతాధికారులు ఆదేశించడంతో గ్రామాలకు కేటాయించిన లారీలు శనివారం చేరుకున్నాయి. దీనితో తమ కళ్లాల్లోని ధాన్యం రాశుల వద్దకే లారీలు చేరుకుంటున్నాయి. దీనితో రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. మండల వ్యాప్తంగా రబీలో సాగు చేసిన 13,136 ఎకరాల్లో ఇప్పటి వరకు 8,797 ఎకరాల్లో వరి మాసూళ్లు పూర్తయ్యాయి. జిల్లాస్థాయి సాగు సలహా సంఘం సమావేశంలో ప్రధానంగా ధాన్యం రవాణాపై ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు చర్చించారు.

దీనితో మండలంలోని భీమడోలు 30, గుండుగొలను 10, పూళ్ల 20, పోలసానిపల్లిలోని నాబార్డుకు చెందిన రైతు సొసైటీకి 10 చొప్పున 70 లారీలను సివిల్ సప్‌లైయిస్ ఉన్నతాధికారులు కేటాయించారు. అదే విధంగా మండలానికి 4,67,850 గోనె సంచులను అయా సొసైటీలకు అందజేసారు. ఎకరానికి 100 బస్తాల చొప్పున ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసింది. గతంలో ఉన్నా నిబంధన మేరకు 75 బస్తాలు మాత్రమే కొనుగోలు చేయాల్సి ఉండగా దాళ్వాలో దిగుబడులు గణనీయంగా పెరగడంతో 100 బస్తాలకు పెంచింది. మండలానికి కేటాయించిన 70 లారీల్లో సగం చేరుకున్నాయని, ఆదివారం నుంచి పూర్తిస్థాయిలో ధాన్యం సేకరణ ప్రారంభమవుతుందని ఏవో ఎస్‌పీవీ ఉషారాణి తెలిపారు. రబీలో 50వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం కాగా ఇప్పటి వరకు 3వేల మెట్రిక్ టన్నులు సేకరించి మిల్లులకు పంపినట్ల వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు అంటున్నారు. గుండుగొలనుకు వచ్చిన 4 లారీల్లో ధాన్యాన్ని రైతుల వద్ద నుంచి తీసుకుని సంబంధిత మిల్లులకు పంపారు. సొసైటీ చైర్మన్ నంద్యాల సుబ్బరాజు, ఉపసర్పంచ్ ముదుండి సూర్యనారాయణరాజు ప్రత్యేక శ్రద్ధ వహించారు. ఎమ్మెల్యే వాసుబాబు సహాయ సహకారాలతో నాలుగైదు రోజుల్లో 90శాతం ధాన్యాన్ని మిల్లులకు పంపేలా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ డైరెక్టర్లు నల్ల శ్రీనివాసరావు, డోకల మురళి, రైతులు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మాణం పూర్తి

దెందులూరు: సానిగూడెంలో మూడు గ్రామాలకు చెందిన 40 కుటుంబాల ముస్లిం సోదరుల శ్మశానికి వెళ్లే కల్వర్టు నిర్మాణ పనులు శనివారం పూర్తయ్యింది. గంగన్నగూడెం, గాలాయగూడెం, సానిగూడెంకు చెందిన ముస్లిం సోదరులు ఇటీవల ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరిని కలిసి మరణానంతరం అంత్యక్రియలకు రోడ్డు నుంచి శ్మశానానికి వెళ్లడానికి పటిష్టమైన దారి బోదెపై కల్వర్టు లేదని తెలియజేయడంతో వెంటనే ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి నిధులు మంజూరు చేసి సానిగూడెం సర్పంచ్ శనపల్లి విష్ణును నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో కల్వర్టును యుద్ధప్రాతిపదికన నిర్మాణం పూర్తి చేశారు. ఈ కల్వర్టు వల్ల మూడు గ్రామాల ముస్లిం సోదరులకు శాశ్వత ప్రయోజనం చేకూరింది. కల్వర్టు పనులను గాలాయగూడెం సర్పంచ్ చిలకా వెంకట సుబ్బారావు,


సానిగూడెంలో కల్వర్టు నిర్మాణ పనులు పరిశీలిస్తున్న సర్పంచ్ శనపల్లి రామకృష్ణ (విష్ణు)

ముస్లిం పెద్దలు పరిశీలించారు. ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరికి, మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నానికి వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మహిళా నేత శనిపల్లి విజయలక్ష్మి ఉన్నారు.

ఫైనల్‌కు చేరిన భీమడోలు, పూళ్ల క్రికెట్ జట్లు

ఉంగుటూరు: నియోజకవర్గ స్థాయిలో ఉంగుటూరులో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు ఫైనల్స్‌కు చేరాయి. శనివారు సెమీఫైనల్స్ పోటీలు నిర్వహించారు. తొమ్మిదో రోజు గణపవరం–కైకరం జట్ల మధ్య జరిగిన పోటీలో కైకరం జట్టు విజయం సాధించింది. సెమీఫైనల్స్‌లో ఉంగుటూరు–భీమడోలు జట్ల మధ్య జరిగిన పోటీలో భీమడోలు జట్టు విజయం సాధించింది. భీమడోలు జట్టు ఫైనల్‌కు చేరుకుంది. కైకరం –పూళ్ల జట్లు సెమీఫైనల్స్‌లో తలపడగా పూళ్ల జట్టు ఫైనల్‌కు చేరుకుంది. మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌గా రవినాథ్ ఎంపికయ్యారు. మూడో స్థానం కోసం ఉంగుటూరు–కైకరం జట్లు తలపడనున్నాయి. ఫైనల్స్‌కు చేరుకున్న పూళ్ల, భీమడోలు జట్లు ఆదివారం మధ్యాహ్నం 2గంటలకు తలపడనున్నాయి.


కైకరం - గణపవరం జట్లు ఆడుతున్న దృశ్యం

సమస్యలు సత్వరం పరిష్కరించేలా సుపరిపాలన

- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- నిడమర్రులో గడపగడపకు మన ప్రభుత్వం

నిడమర్రు: గ్రామ సచివాలయం సిబ్బందికి అందుతున్న ఫిర్యాదులు, ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కరించేలా సురిపాలన అందించేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శనివారం నిడమర్రు గ్రామ సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం, జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాలు నిర్వహించారు. హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల వద్దకే పరిపాలన అనే లక్ష్యంతో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను అందుబాటులో ఉంచేందుకే గ్రామ సచివాలయ వ్యవస్థను సీఎం జగన్ ఏర్పాటు చేసారన్నారు. సమస్యలుంటే గతంలో సుదూర ప్రాంతాల్లో ఉన్న జిల్లా, మండల కేంద్రాలకు వెళ్లాల్సిన భారం తగ్గిందన్నారు. నవరత్నాలతో ప్రతి కుటుంబం ప్రభుత్వ పరంగా ఏదో ఒక ఆర్థిక భరోసా పొందిందన్నారు. ఆ వివరాలు ప్రజలకు, లబ్ధిదారులకు తెలియజేసేందుకు, సమస్యలు తెలుసుకునేందుకు ఇంటింటికీ వస్తున్నామని వాసుబాబు అన్నారు. జెడ్పీటీసీ కోడే కాశి, ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, మండల కన్వీనర్ సంకు సత్య కుమార్, నౌడు అచ్యుతరామారావు, సర్పంచ్ పొట్నూరి ఉమా మహేశ్వరరావు, పార్టీ అధ్యక్షుడు గుడిసె జాన్‌బాబు, మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ పోలిశెట్టి రమేష్, ఎంపీటీసీ దూసనపూడి డ సత్యనారాయణ, ఉపసర్పంచ్ పోలిశెట్టి మురళి, నేతలు తలమింటి వెంకట్, చలంశెట్టి బాబులు, గణపతి శ్రీను, ఎలిశెట్టి మురళి, రుద్ర సుబ్బారావు, తాడి ధనరాజు, పతివాడ శ్రీను, అంబళ్ల శ్రీను, అంబటి సంజీవరావు, వగ్వాల రాధాకృష్ణ, మండ శ్రీను, పెదపాటి రమేష్, కన్నాజి రామకృష్ణ, దూసనపూడి కృష్ణ, సర్పంచ్‌లు పుప్పాల మేరీ, ముగ్గళ్ల యాకోబు తదితరులున్నారు.


నిడమర్రులో బ్రోచర్‌ను లబ్ధిదారులకు అందించిన ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

ఉత్తమ సమాజ స్థాపనే మానవత లక్ష్యం

భీమడోలు: ఉత్తమ సమాజ స్థాపనే లక్ష్యంగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ పని చేస్తుందని రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు అన్నారు. భీమడోలు అమ్మవార్ల ఆలయంలో శుక్రవారం రాత్రి 2022–23 ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా డైరెక్టరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. డైరెక్టరీని భీమడోలు సీఐ వి.వెంకటేశ్వరరావు, రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు, సెంట్రల్ కమిటీ చైర్మన్ అలపాటి నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు రామిశెట్టి గంగాధరరావుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు రామిశెట్టి గంగాధరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న సీఐ వి.వెంకటేశ్వరరావు, రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు మాట్లాడుతూ సంస్థ ప్రతినిధుల సహాయ సహకారాలతో ఉత్తమ సమాజాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా మానవత సంస్థ కృషి చేస్తుందన్నారు. జిల్లా, రాష్ట్ర ప్రతిధులు అప్పక రాంబాబు, సాగిరాజు జానకి రామరాజు, కోడూరి రాధా పుష్పవతి, మండల అధ్యక్షుడు పచ్చా వెంకటేశ్వరరావు, మండల చైర్మన్ గుల్లా నూకరాజు, ప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక రామచంద్రరావుపేట వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వారి 34వ వార్షిక వైశాఖ బ్రహ్మోత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం స్వామి వారిని పెండ్లి కుమారుని, దేవేరులను పెండ్లి కుమార్తెలను చేశారు. స్వామివారి మూలవిరాట్‌కు విశేష అలంకరణ చేశారు. సాయంత్రం విష్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యాహవాచన, రక్షా బంధన, రుత్విక్వరుణ పూజలు నిర్వహించారు. మృత్సంగ్రహణ, అంకురార్పణ, వాస్తు హోమం, వాస్తు పర్యగ్నీకరణ, యాగశాల ప్రవేశం, వైనతేయ ధ్వజాధివాసం నిర్వహించారు.

జగనన్నే మా భవిష్యత్తుకు అనూహ్య స్పందన

దెందులూరు: జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి వినూత్న అపురూప స్పందన లభిస్తోందని వ్యవసాయ సలహా మండలి దెందులూరు చైర్మన్ కొండేటి గంగాధరబాబు అన్నారు. శనివారం గోపన్నపాలెంలో వైఎస్సార్‌సీపీ గ్రామ అధ్యక్షుడు వీరంకి సత్యనారాయణ, సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి కుమార్, ఎంపీటీసీలు ఏనుగు అంజలి ప్రసాద్, సువ్వా ప్రభుదాసు, ఉపసర్పంచ్ హేమసాగర్ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తుపై ఇంటింటా సర్వే నిర్వహించి కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి మాట్లాడుతూ గడిచిన నాలుగేళ్లల్లో పాదయాత్రలో ఇచ్చిన హామీలతో పాటు, అదనంగా సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి అందరూ అండగా నిలవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అద్భుతమైన మెజార్టీతో ప్రభుత్వ ఏర్పాటు తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మోర్ల సుబ్బారావు, గృహసారథులు, వలంటీర్లు, వార్డు మెంబర్లు ఉన్నారు.


గోపన్నపాలెంలో సర్వే నిర్వహిస్తున్న కొండేటి గంగాధరబాబు, సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి

పేకాట స్థావరంపై దాడి

పెదపాడు: పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులపై పెదపాడు పోలీసులు కేసు నమోదు చేసారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం పెదపాడు మండలంలోని అప్పనవీడులో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో దాడి చేసినట్టు పోలీసులు తెలిపారు. పేకాట ఆడుతున్న ముగ్గురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.2,200 స్వాధీనం చేసుకుని, నిందితులపై కేసు నమోదు చేసినట్లు పెదపాడు ఎస్సై బీ నాగబాబు తెలిపారు.

ఆయుర్వేద ఆసుపత్రికి కుర్చీల వితరణ

ఉంగుటూరు : స్థానిక ఆయుర్వేద ప్రభుత్వ ఆసుపత్రికి 6 కుర్చీలను ఆదూరి శారద శనివారం అందజేశారు. తన తండ్రి తల్లాప్రగడ సర్వారాయుడు పేరున వీటిని అందసినట్టు ఆమె తెలిపారు. దీనికి తల్లాప్రగడ భీమేశ్వరరావు కృషి చేశారు. దాత శారదను డాక్టర్ లక్ష్మీ ప్రసన్న అభినందించారు.

పేద కుటుంబానికి ఆర్థిక సాయం

భీమడోలు: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల సీఆర్‌పీఎస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం కోడూరుపాడులోని నిరుపేద కుటుంబానికి రూ.10వేల విలువ గల బియ్యం, నిత్యావసరాలు అందించారు. గ్రామంలోని సిద్దాబత్తుల ప్రసాద్ కుమారుడు చిన్నరాజు అనారోగ్యానికి గురయ్యాడు. సీఆర్‌పీఎస్ అసోసియేషన్ ప్రతినిధులు, హెడ్ కానిస్టేబుల్స్ దాసరి చలమయ్య, నల్లమెల్లి రవికుమార్, పెద్దలు పీడీ రామారావు, దాసరి ప్రసన్నకుమార్, సోమాల సుబ్బారావు కలిసి ఆ కుటుంబానికి బియ్యం, నిత్యావసరాలను అందించారు.

ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ

పెదపాడు: మమతల పందిరి ఫేస్‌బుక్ గ్రూపు అడ్మిన్ లంక రమేష్, సభ్యుల సేవలు అభినందనీయమని మానవత సేవా సంస్థ రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు అన్నారు. శనివారం అప్పనవడులోని అభయాంజనేయ స్వామి ఆలయ కూడలి వద్ద మమతల పందిరి ఆధ్వర్యంలో ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి నల్లమోతు రాంబాబు, కృష్ణ వైట్లకు లంక రమేష్ సహకరించారు. వడ్డి వాసవి, కే కొండలరావు, వడ్డిల్లి లక్ష్మి, డాక్టరు యనమదల రమేష్ పరుచూరి రామకృష్ణ, యార్లగడ్డ సత్యనారాయణ, చలసాని కుసుమ కుమారి పాల్గొన్నారు.